1. పెయ్యేళ్ళ కవినోయ్ – పాటలో రచయిత పేర్కొన్న కవుల పేర్లు వరుసగా….. (    )
   A. వాల్మీకి,వ్యాసర్షి, గుణాఢ్యుడు,కాళిదాసుడు, భవభూతి, తిక్కన
   B. వాల్మీకి, వ్యాసర్షి, గుణాఢ్యుడు, కాళిదాసుడు, భవభూతి,నన్నయ, తిక్కన
   C. వాల్మీకి, వ్యాసర్షి, గుణాఢ్యుడు, కాళిదాసుడు, తిక్కన, అడివి బాపిరాజు
   D. వాల్మీకి, వ్యాసర్షి, గుణాఢ్యుడు,నన్నయ, తిక్కన, భవభూతి, అడివి బాపిరాజు.
2. ఈ కింది వానిలో తేటగీతి పాదము గుర్తించండి. (    )
   A. నీతడేల గలుగు నిహము పరము
   B. రాజు చేతి కత్తి రక్తంబు వర్షించు
   C. రాజు మరణించె నొకతార రాలిపోయె.
   D. చలిచీమల చేత చిక్కి చావదె సుమతీ
3. వివేకానందుని షికాగో ప్రసంగానికి సంబంధం లేనిది.    (    )
   A. ప్రార్ధనలు, కర్మకలాపాలు చిత్తశుద్ధికి పనికి వస్తాయి.
   B. సమస్త మతాలకు,సమస్త ధర్మాలకు సనాతన ధర్మం తండ్రి అనదగింది.
   C. విగ్రహారాధన ధ్యానానికి ఉపయోగపడుతుంది.
   D. భగవంతుని దర్శనం లభించాలంటే ముందు మనలోని అహంకారం నశించాలి.
4. గాంధీజీ తనకు బహుమతిగా ఇచ్చిన బొమ్మ గురించి చెప్పనిది. (    )
   A. కోతులు కాదు, అవి నా గురువులు
   B. అవి మూడూ మూడు పనులు చేస్తూ మనకు మూడు విధాలైన ఉపదేశాలు ఇస్తున్నాయి.
   C. అవి మూడూ మట్టిలో నుంచి మాణిక్యాలను పెలికితీయగలరు అని హితోపదేశం చేస్తున్నాయి.
   D. ఈ మూడు కోతులు చెడు అనకు, చెడు కనకు,చెడు వినకు అని మానవులకు హితోపదేశం చేస్తున్నాయి.
5. ఈ క్రింది వానిలో లక్షణ గ్రంథాలు …. (.    )
   A. తృణకంకణం , రమ్యాలోకం
   B. మాధురీ దర్శనం , ఆంధ్రావళి
   C. వనమాల ,ఆంధ్రావళి
   D. రమ్యాలోకం , మాధురీ దర్శనం
6. కింది వానిలో **<u>కొండవాగు</u>** ఈ ప్రక్రియ కు చెందిన పాఠం….. (    )
   A. వ్యాసం
   B. కథనం
   C. సంభాషణ
   D. లేఖ
7. గజనీ మహమద్ విజయయాత్రా గ్రంథం షానామా ను రచించిన పిరదౌసికి గజనీ మహమద్ బంగారు నాణాలకు బదులు వెండి నాణాలు ఇచ్చాడు – అను ఇతివృత్తంగా కలిగిన కావ్యాన్ని రచించిన కవి… (    )
   A. షాజహాన్
   B. జాషువా
   C. జాక్ కోప్
   D. జావేద్
8. పోస్టాఫీసు వీధిలో ఉంటున్న రాఘవ గారి అబ్బాయి…. (    )
   A. వెంకట్
   B. సూర్య
   C. రవి
   D. రామం
9. కింది వాటిని జతపరచండి.
   A. అభినవ నన్నయ (    ) E. జాక్ కోప్
   B. కరుణశ్రీ (    ) F. గుర్రం జాషువా
   C. నవయుగ కవి చక్రవర్తి (    ) G. రాయప్రోలు సుబ్బారావు
   D. దక్షిణాఫ్రికా నవలా రచయిత (    ) H. జంధ్యాల పాపయ్య శాస్త్రి

A. A- G,B- H,C-F,D-E
B. A- G,B- H,C-E,D-F
C. A- G,B- E,C-F,D-H
D. A- E,B- H,C-F,D-G

10. ఆంధ్ర జాతి నీతి ననుసరించు – ఈ పాదంలో గల సూర్యగణాలు ఎన్ని? (      )

A. 5
B. 4
C. 6
D. 3